
అమృతకణములు

(శ్రీమతి [illegible]



శిరోమణి:

సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి

వెల ౦-౮-౬

ప్రతులు ౧౦౦౦

Printed by Mr. K. L. NARASAYYA,

at the Andhra Grandhalaya Press,

BEZWADA.

1942

ప్రాప్తిస్థానము:

శిరోమణి : సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి,

44, జీరా,

సికింద్రాబాద్

(దక్కన్).

చిన్నమాట

'శృంగార ఏవ మధురః పరః ప్రహ్లాదనో రసః అని' యాలంకారికుల మతము. కావుననే భరతుఁడు తొట్టి యాలంకారికు లెల్లరును బ్రప్రథమమున శృంగారమునే కీర్తించిరి. పైఁగా దీనికి విష్ణు వధిదైవత మనియు నిది యుత్తమ ప్రకృతిప్రాయ మని యును స్తుతించిరి.

సంస్కృతాలంకారగ్రంథములం దుదాహృతము లగు నా శృంగారశ్లోకము లమృతతరంగములు. ఆ గ్రంథజాలము నందుఁ బ్రకృతోపలభ్యమానము లగు అమరుకావ్యము, గాథాసప్తశతి, శాకుంతలము మొదలగు కావ్యసముదాయమునుండి కొన్ని శ్లోకము లుదాహరింపఁ బడినవి. కానీ పెక్కింటి కాకరము మృగ్యము. ఉపలభ్యమానగ్రంథములందును నాంధ్రానువాదము లున్నవానివంకఁ బోక యనువాదరహితములును అనుపలభ్యమానా కరములు నగు శ్లోకములమాత్రమే యనువదించితిని. సామాన్యముగా నాలంకారికు లెల్లరును నొకే శ్లోకముల నుదాహరించుచు వచ్చిరి.

ఆలంకారికు లేర్చికూర్చిన యా శ్లోకము లమృతతరంగము లైనను ననువాదమునఁ గణము లయినవి. ఇది భాషాంతరీకరణ మాహాత్మ్యము. పై యలంకార గ్రంథములఁ జూడని కేవ

లాంధ్రవిద్వాంసుల కా రసతరంగముల రుచి చూపించు నుద్దేశముతో నేసీ పనికిఁ గడఁగితిని. వీనిఁ జదివిన పిమ్మటనైనఁ దద్రసపూర్ణత నాస్వాదింపఁగోరి మూలశ్లోకములఁ జదివి యానందింతురుగాకని నా కోరిక.

కువలయానందము, కావ్యప్రకాశము, సాహిత్యదర్పణము, చిత్రమీమాంస, చిత్రమీమాంసాఖండనము, కావ్యాలంకారసూత్రవృత్తి, సుభాషితరత్నభాండారము మొదలయిన గ్రంథము లీ పొత్తమున కాకరము.

నా యీ చిన్నిపొత్తమునకు ముద్రణ సాహాయ్యరూపమున గురుదక్షిణ సమర్పించిన నా ప్రియశిష్యుఁడును, ఆంధ్రభాషాభిమానియు, సికింద్రాబాద్ వణిక్ఛిరోమణియును, వదాన్యతిలకుఁడును, రసికావతంసుఁడు నగు శ్రీ శిర్నాం సత్యనారాయణ గుప్తకు నా ధన్యవాదములు.

గ్రంథకర్త.

అమృతకణములు

ఆ. వె. కంటఁ గ్రాఁగినట్టి తుంటవిల్కానినిఁ
గంట బ్రదుకఁజేయఁ గలుగుదంట
లా త్రినేత్రు గెలుచు నాటోపము వహించు
వామనేత్రలకు నివాళు లిత్తు- ౧

చ. విలసిలు బావియొండు వినువీధిని; నాపయిఁ బైఁడిమెట్లలో
మలఁచిన యింద్రనీలమయమార్గముగ్రాలుఁ; దదగ్రమందు వ
ర్తిలును గిరిద్వయం; బదిసుకృజ్జనగమ్యముఁ జందనాంక;మా
స్థలమున కేగ లభ్య మమృతంబు సుధానిధియుంటఁ జెంగటన్.

కం. తన హృదయంబును జీలిచి
కొనివచ్చిన కలికి కటికగుబ్బలకవకుం
గనికర మనునది లేశం
బును గలదే లాఁతి హృదయమును జీల్పంగన్? ౩

కం. కనఁబడుచువచ్చె రాగము
మును నీ కెమ్మోవియందె ముఖ్యంబుగఁ గ్రొ
న్ననఁబోఁడి! యిప్పు డయ్యది
కనఁబడు నీ హృదయమునను గాఢతరంబై. ౪

కం. తలయెత్తి పయినిఁ గను చం
జలివ్రేళ్లల నెడమెడంబు జరుపుచుఁ బాంధుం
డలజలము నానుకోలఁదిని
సలుపుఁ బ్రిపాపాలి సన్నసన్నగ ధారన్.

కం. కల దనురాగము సంధ్యకుఁ;
జెలువుం డగు పవలు సతముఁ జెరలాడెనుఁ గ
న్నులముం; దైనను బొసఁగదు
కలయిక యెన్నటికి; దైవగతి యెట్టిదొకా! ౬

చ. "తనరెకు నంచ ముక్కున క్షతంబగు మొగ్గలజంటతో సరో
జిని యిటుఁ; గ్రోలి కోయిలత్యజించిన కెందలిరాకుతోఁడ గ్రా
లును నెలమావి" యంచుఁదమలోఁదమ రాడఁజెలుల్ సరస్తటిన్,
వినిచనుదోయి; బైటఁ, బెదవిం దన కేలనుమూసె నింతియున్.

కం. అవివేకి యగుటఁ జగ్గవ
యవిరతము జగత్త్రయంబు నలయించునుగా
కవునే శ్రుతిహిత మగు క
న్గవ కివ్విధి లోకమారణముఁ గావింపన్? ౭

ఆ. వె. తెలుపిలేక మొగిలు కురియుచున్నది వాన;
నిగిడి పురులు విప్పి నెమ్మలాడు;
నహహ! కాంతుఁడో? కృతాంతుఁడో! నాదు దుః
ఖాంతమును బొనర్ప నరుగుదెంచు. ౮

కం. పొలయలుకను దొలఁగింపఁగఁ
జెలియడుగులయందు వ్రాలఁజేరెడు నాకుం
గలిగింపఁగ నుపకారము
బలముగఁ గ్రొమ్మొగి లదృష్టవశమున నుఱిమెన్. ౧౦

ఆ. వె. కాదు విసముచేతఁ; గాదు శస్త్రంబుచేఁ;
గాదు నిప్పుచేతఁ; గాదు మిత్తిఁ;
బ్రతికరింపరాని పరుసందనముఁగల్గు
స్త్రీలు స్త్రీలచే సృజింపఁబడిరి. ౧౧

ఆ. వె. కటికిరాలుదక్కఁ గనరావు కంటికీ
పల్లెకొంపలందు బాటసారి !
ఘనపయోధరములఁ గనుగొని నిలువంగఁ
దలఁచితేని నేఁడు నిలిచిపొమ్ము ! ౧౨

చ. ఇది జడగాదు కూర్చి మెలియిడ్డకురుల్; గరళంపుఁబిండు గా
దిది గళమందుఁ గస్తురిసుమీ! తలపై నెలవంకగాదు పో
మ్మిది విరిగాని; కాదిది మెయిందెలిబూదెయువిప్రయోగమం
దొదవిన తెల్పు; నక్ బ్రమసితో హరుఁ?డంచలయింతువంగజా!

గీ. అతిపకును సేమమే? యామె బ్రతికియున్న ;
దడుగుచుంటిని సేమంబు; నంటిఁగాదె
బ్రతికియున్నదియని; యదేపలికె దేల?
ఊపిరుండంగఁ జచ్చెనం టుచిత మగునె? ౧౪

కం. ఒకజాణక త్తె సంకే
తకాల మెఱుఁగందలంచు తన మిండనికిన్
సకులకడఁ గనుల నవ్వులఁ
బ్రకటించెను; గరవిలాసపద్మము మూసెన్. ౧౪

ఆ. వె. చెమ్మగిల్లి మోము చెమ్మటల్ జాల్వాఱ
నంటఁ గుంకుమంబు నళితియందుఁ
గాంచి చెలియ నగుచుఁ గలికి యమ్మగసేతఁ
దెలుప ఖడ్గలేఖ గిలికెఁ గేల. ౧౫

గీ. మొలిచెఁ గమలంబు నిర్జలస్థలమునందుఁ
గలువ లుదయించె దానిపైఁ; గానిపించెఁ
గనకలతపైని వెల్ల; నా కనకలతయు
లేఁతయఁట! యేమి యీ మహోత్పాతవితతి? ౧౬

ఆ. వె. చూచుకొనుచు సతము లోచనయుగళంబు
మురిసిపోదువేల మోహనాంగి!
నలువలంకులందుఁ గల కొలంకులయందు
నిట్టి నల్లకలువ లెన్ని లేవు? ౧౭

కం. అతివా! వింటివె యీ యు
ప్రతిష్ఠ? లోకంబునందు వ్యాపించెను; నీ
ప్రతిలేని మోముఁ బామరు
లతిమూర్ఖులు పోల్తురఁట! శశాంకునితోడన్. ౧౮

కం. తనమిండని కతలెల్లను
వినుచుచుఁ జెలియనుచు బ్రమసి వెలఁది మగనితో
మనమున నెఱింగి మగఁ డని
"యనంతరము మేలుకొంటి నతివా!" యనియెన్. ౨౦

మ. విరినిద్రింపఁగఁజూచుమాత్రమునఁ గాన్పించెంగరంబెఱ్ఱనై
అరుణత్వంబు వహించెఁబాదములుపూయంగోరలాక్షారసం
బురియించెన్ మెయిపూఁతయన్ తలఁపు; నయ్యో! చెప్ప
నేముండె ? దు
ర్భరమైయున్నది సైఁపఁగా నగురుధూపంబే నధీరాక్షికిన్.

కం. సుదతీ ! యనుక్షణంబును
నెదుగుకొనుచువచ్చు నీదు నీ చన్గవ కె
య్యది చాలినంత దేశము ?
త్వదీయ కరలతల నడిమిభాగమునందున్. ౨౨

కం. ఆ యందం బా చందం
బాయా నెఱజాణతనము లా మాటతనం
బే యెడఁగన; మాసుందరి
యాయజుసామాన్యసృష్టి యగునే తలఁపన్? ౨౩

కం. 'చనుదు'నని 'చన'ననియునున్
మనఃప్రియుం డాడ రెండుమాట లపుడ జా
రెను మును ముంగటి గాజులు
వెనుకటివట గుత్తమగుట ప్రీతె వెలఁదికిన్. ౨౪

కం. నలుఁగుచు సైఁపంగల పు
వ్వ్వులతీవలు లాఁతులుండెఁ; బొమ్మచట మనం
బలరింపు; మేల యరజ
స్వ్వలయగు విరజాజి మొగ్గఁబడి చెఱతు వళీ ౨౫

గీ. నీదు మువ్వ్వల్వ దాఁచిన నాదుబంతి
నీఁగదే, రాధ! యంచు నా యింతి డాసి
చిలిపితనమెల్ల మొగమందుఁ జిందులాడఁ
బోకముడి విప్పి హరి మాకు మోదమిడుత. ౨౬

ఆ. వె. ప్రియుఁడ! నీదుయాత్ర పెద్దకాలం బింక
నన్నుఁ దపింపఁబోదు నమ్ము! నిజము!
వెడలవలసియున్న వెడలుము తడయక
శంక లెల్ల నొక్క వంకఁ ద్రోసి. ౨౭

కం. గిరిపై లత జనియించుట
నెఱుఁగుదు మీలోకమందు; నెఱుఁగము లతపై
గిరి జనియించుట; నిత్తఱి
గిరిద్వయము కనకవల్లికిని జనియించెన్. ౨౮

కం. తిలపుష్పంబును వెలువడి
మలయజ పరిమళము గ్రమ్మ మారుత మొలసెన్;
గలువలజంటను వెలువడె
ములుకుల ముత్తములు చిత్రముగ లోకముపై. ౨౯

ఆ. వె. "ఇది నపుంసకంబుగద!" యంచుఁ బ్రియురాలి
ప్రాంతమునకు మనసుఁ బంపియుంటి;
నది రమించుచుండె నటనె! హా! పాణిని
పలుకు నమ్మి గోతఁబడితిఁ జెడితి. 30

మ. పిఱుఁదుల్ వీడెఁదనుత్వమున్; నడుము ప్రాపించెందగన్ దానినిన్;
జరణద్వంద్వము పాసెఁ జంచలగతుల్; సాధించెఁ గన్దోయి; య
త్తఱి వక్షంబు కుచద్వితీయమును వక్త్రం బద్వితీయంబు నై
పరగెన్; జవ్వనమిట్టుమార్చె గుణముల్ త్వద్గాత్రమందింతిరో!

కం. ప్రియుకై పంపితి దూతిక;
లయించె నది వానియందె, లంకెవడెను ద
ద్వయమున కో సఖులారా!
అయితిని మతిలేనిదాని; నయితి నభాగ్యన్. 32

ఆ. వె. అలరుఁబోఁడి! నీదునవలగ్నమునకన్న
సూక్ష్మమగు మృణాలసూత్ర; మదియుఁ
బట్టదయ్యె! బెద్దబలిసిన నీగుబ్బ
చన్నుదోయినడిమి సందునందు. 33

గీ. మల్లెదండలు గై సేసి మలయజంబుఁ
బూసి యొడలికిఁ దోడి పట్టుపుట్టములను
బండువెన్నెల నడిరేలఁ బరువు లిడుచుఁ
గానఁబడదయ్యె నభిసారికాజనంబు. 34

కం. పలునొక్కులుగల తన కో
మలిమోవినిఁ గాంచి యెవఁడు మండిపడఁడు? నే
వలదన్న మూరుకొంటివి
వలపుగొని సభృంగమైన పద్మమును జెలీ! ౩౫

నాయిక:—

కం. కలిగించెను సీత్కారము;
బలముగఁ గెమ్మోవిఁ బుండుపఱచెను; మేనిం
బులకించె;

సఖి:—

నాగరుఁడు నినుఁ
గలిసెనె?

నాయిక:—

యదిగాదు; శీతగాలి యిదిచెలీ! ౩౬

చ. చనుఁగవ తాండవింప జడసళ్ళఁగనూఁగఁగ ముత్తెపున్ సరుల్
కనకపుఁ గమ్మలాడఁ జెవులన్ మిఱుమిట్లుగఁ జెమ్మగిల్ల నా
ననముగరప్రహారములొనర్చుచుమిక్కిలియూర్చుకొంచు ని
వ్వనిత కరంగుఁ గందుకమ! భాగ్యమనంగనునీదెపో! భువిన్.

ఆ. వె. మొదటఁ గ్రిందనున్న పువ్వుఁ లేఱి లతాంగి
కొమ్మనున్నవానిఁ గొనఁదలంచి
నడుగు నిడ నశోకమం దెక్క నదియును
మొదలినుండి మరల మొగ్గదొడిగె. ౩౭

ఉ. అంచలగర్వభంగమగు నా సతియానవిలాసముం గనన్;
గాంచును మానవృత్తినిఁ బికంబులు ముచ్చట లాలపించినన్;
గాంచిన మేనిమార్దవముఁ గన్పడు జాజియు రాతియట్లు; వీ
క్షించిన నంగశోభ సిరి సిగ్గిలి తొల్పదె కావిపుట్టమున్ ?

ఆ. వె. ఏ గిరీంద్రమందు నెంతకాలంబుండి
యే తపం బొనర్చె నీ శుకంబు ?
పువ్వుఁబోఁడి ! నీదు మోవివోలెను గెంపు
లుఱుకు బింబఫలముఁ గొఱుకుకొఱకు. ౪౦

చ. "చెదరినముంగురుల్ సరిగఁ జేర్పుము చెల్వఁడ! బొట్టుదిద్దుమీ
నుదుట విలాసి! కూర్పుము చనుంగవఁ ద్రెస్సిన ముత్తెపున్ సరుల్
హృదయసఖుండ!" యంచు వచియించిర తాంతమునందు వాని తా
కుదలకోడల్ గగుర్పొడువ, గోమలి క్రమ్మఱఁ బొందె మోహమున్.

కం. సతి ! యెంత ధన్యురాలవె !
రతినడుమం బ్రియునితోడ రమణీయకథా
శతము వచింతువు; నాకో
స్మృతిపోవుఁ బ్రియుండు నీవి స్పృశియింపఁగరాన్. ౪౨

కం. కనులన్ రాలిన పుష్పొడిఁ
దన వదనానిలముచేతఁ దలఁగింపఁగఁజా
లని ప్రియునిఁ బొడిచెఁ బీన
స్తని యొకతె పయోధరమునఁ దద్వక్షమునన్. ౪౩

గీ. కాల మామని; కాముండు గండుబాఱెఁ;
దీండ్రముగ వీచుఁ జల్లని తెమ్మెరలును;
దావు వంజులకుంజ కేళీవనంబుఁ;
దవులఁ బతి; తెల్పు మిపుడు కర్తవ్య మేమొ? ౪౪

చ. కనుఁగొని యెఱ్ఱవారిన మొగంబును ముద్దిడఁబోతి; నత్తఱిన్
ననునొకతన్నుఁ దన్నెఁ జరణంబున; నవ్వుచుఁ బట్టుకొంటి దా
నిని; నపు డేమి సేయుటకు నేరక కన్నులనీరు రాల్చుచున్
ననుఁగనుకల్కి యయ్యలుక నాకుసఖా! కుతుకంబొనర్చెడున్.

కం. అనలంకృతుండ వయ్యున్
మనోజమూర్తీ! హరింతు మనము బలిమి న
వ్వనితానఖక్షత విభూ
షణములు దాల్చితివి నిన్ను సాధ్యమె పొగడన్. ౪౬

చ. కలుగవు నాకు మేల్నగలు గాత్రమునం; గనరాదు వన్నె వ
ల్వలపసయున్; హులక్కి నడలన్ హొయలన్; మొగ
మందు గండ్ర న
వ్వులుఁదిమురుంగనంబడ;వవున్;సుభగుండయినంబరాయిచె
ల్వలఁగనఁ డీపెనాథుఁ డని పల్కు జగంబు సహింపకో సఖీ!

చ. అతివరో, నీవెనాకుఁ బ్రియురాలవునుమ్మనియన్నమాటసూ
నృతము;ప్రియోపభుక్తరమణీయముచేలముఁదాల్చి యేగుదెం
చితి విటునాగృహంబునకుఁ జెల్వఁడ! కామిజనంబుమండనం
బతిసఫలం బగుంగద యథార్థముగా నిజకాంత కాంచినన్.

ఆ. వె. చియ్యఁ బట్టి యుంటఁ దొయ్యలి ప్రియుతోడి
రతులఁ జాటెవింత చతురిమంబు,
శిష్యవృత్తి సంతఁ జెప్పించుకొన్నట్లు
పావురాలు మణితఫణితిఁ గఱచె. ౪౯

మ. మగఁడా! ఊర్చినఁ బ్రేవు లెంచు; సవతుల్ మచ్చిత్తముం
ద్రవ్వీచూ;
త్రగునాయత్తగయాళిపట్టుఁబసి; యేరాండ్రా! దృగంతంబులం
దగ భేదింతురు;నిష్ఫలంబు శ్రమ;కన్నన్నల్ వృథా!పొమ్మిటన్
వగలాఁడా!యిదెదాలనుండియె నమోవాకంబునర్పించెదన్.

చ. అడుగిడు మెల్లమెల్ల భువి; నంతిపురంబును వీడిరాదెటుల్;
దుడుకున నవ్వఁబోఁదు; మదిలో నిమిసంబునఁగొన్న సిగ్గునం
గడబిడఁబొందుఁ; బల్కునుగొలంది గభీరిమ, కొద్దివక్రిమం
బడర;నిజప్రియుం గుఱిచియాడుచెలింగను నెత్తి భ్రూకుటిన్.

మ. తనుఁజూడంగను గ్రిందఁజూచును; సమాధానంబు నీదేమియ
న్నను; సెజ్జంబెడమర్లిపండు;బలిమిం గౌఁగింటఁ జేర్పన్ వడం
కును; బోఁజూచుఁ జెలుల్ గదిన్ వెలువడన్ గూర్చుండదుం
జెంత; నా
కునవోఢాంగనవామవృత్తమున నేకూర్చెన్ మనఃప్రీతినిన్.

గీ. కంకణంబులఁ బైకొత్తి, కటి బిగించి
మేఖలను, మాన్పియుందెల మేటిరొదలు,
పోలఁతి! యభిసరణోత్సవంబునకుఁ బూన
దీసెఁ జండాలుఁ డిందుండు తిమిరపటము. ౫౩

మ. వినఁగానైతిఁ దదీయచాటురచనల్; వీక్షింపఁగానైతిఁ; దె
చ్చినహారంబుఁ; బ్రియానులాపములుభాషింపంగనైతిం; బదం
బునఁగైవ్రాలిప్రియుండు వెంటనెచనెన్; మూఢాత్మనై
యేలాకో!
చనునష్టాఁపి కరంబులన్ వడిమెడన్ సంధింపనైతింగటా! ౫౪

కం. "లేవే! దూతీ! మన మిఁకఁ
బోవుద; మతఁ డింతప్రొద్దుపోయిన రాఁడీ
తావున; కీపయి నెవ్వత
జీవించు నతండు దాని జీవేశుఁడగున్. ౫౫

గీ. డాలఁద్రోయుము! వలదంగదములు చెలియ!
బరువు గ్రైవేయకము, రత్నవలయములును
గ్రొత్తయేకావళి నొకండు కూర్పు మేన
దగవు మదనోత్సవములందు దండినగలు. ౫౬

చ. "కరములనాఁపెనో? యెవతెకాని? యదల్చెనొనాదుదూతి; యే
గురుతరకారణంబొ? యిటకుంబ్రియుఁ డిప్పటికేని రాఁడ" యి
క్కరణిఁ దలంచివ్రాల్చి ముఖకంజముఁ బాణితలంబునందు న
త్తరుణి రుదించు నూర్పుఁబువుదండలు డాలకుఁ ద్రోయుఁ
జింపుచున్ . ౫౭

ఆ. వె. కౌఁగిలింపఁ దమ్ముఁ గౌఁగిలించుచు బిగ్గ,
ముద్దులాడఁ దమ్ము ముద్దుగొనుచు,
మోవిఁ గఱవ రేఁగి మోవినిం గఱచుచుఁ
జెలులు ప్రియుని దాసుఁ జేసికొండ్రు. ౫౮

గీ. పరగఁ దమ్మితూఁటిపాఁపకడెంబులు,
పరల వేణి యను కపర్దకంబు,
హరుని ననుకరించు నా పార్వతీదేవి
లీలతోడ లోక మేలుఁగాక. ౫౯

ఆ. వె. తానమునఁ గడిఁది తళతళమను మేను,
తమ్మిలమునఁ గెంపుఁ దాల్చు మోవి
జిలుఁగువలువ; యివియ చాలును వగలాఁడి
కలరువిల్తుఁ డెడఁద మొలిచియుండ. ౬౦

చ. ప్రియుఁడు సతంబుఁదమ్మనుసరించినఁదప్పులువట్టుచుండ్రు; నె
మ్మొయినిఁద్వ్యజింత్రుగాని ప్రియుమీఁదనిగుడ్పరునింపుచూడ్కి నె
మ్మొయినిఁ; బొనర్తుహో! నిజసమీహితమందునిషేధ; మీజగ
త్త్రయినివిలక్షణప్రకృతిఁదాల్చినవామలుఁ నాకుఁగూర్చుతన్.

క. స్వమనోరథంబులకు భం
గము రానట్లడ్డగించుఁ; గలికి నవ్వుల యం
దముతోఁ దర్జించును బ్రియు;
సుమాంగి కల్లేడ్పు లేడ్పు సుఖమగ్నయునై. ౬౨

ఆ. వె. మోహనాంగ! నీదు ముచ్చట లెత్తంగఁ
గోమలాంగి చెవులు గోఁకికొనుచు
నావులించుకొనుచు హర్షాశ్రువులురాల
నొడలు విఱుచుకొనుచు నుండుసుమ్ము. ౬౩

కం. తలిరాకు చుట్టమగు నా
చెలి కెమ్మోవినిఁగనంగఁ జెలువుండు కరం
బులనున్న కంకణంబులు
గలగలమనె నేదొ! బెడఁద గలిగినకరణిన్. ౬౪

కం. తన ప్రియుఁడు వచ్చె వాకిట
కని సొగసుం జేసికొనుచు నంగనవిని యం
జనమును నొసటను, లత్తుకఁ
గనులను, దిలకంబుఁ బెట్టె గండస్థలిపై. ౬౫

గీ. నాదు నునుజెక్కిళులపైని నాయకుండు
స్వయముగా వ్రాసెఁ బుష్పమంజరి నటంచు
మురిసి పోఁకిట్టి వన్యయుం బొందకున్నె?
పాడువణఁకట్టిచో విఘ్నపఱపకున్న. ౬౬

మ. కడునిట్టూర్పులువుచ్చు; నేలఁ బొరలున్; గాంచున్ భవన్మార్గమె
ప్పుడు; బిట్టేడ్చుఁ; గృశీభవించినకరంబుల్ వేయునట్టిట్టులున్
బడయంగాఁగలనైన నీకలయికన్ వాంఛించు నిద్రింపఁగా
నిడఁడద్దానినిఁగూడఁ బాడువిధి యోయీ! యెంత
నిర్భాగ్యయో? ౬౭

కం. చెలికాఁడ! నాదు కంకణ
ముల ముద్దులుమూటఁగట్టు ముక్తాఫలముల్
గలవే వృక్షంబుల? నే
స్థలంబునను; నాఁటి రెవరు? సరిగఁ దెలుపవే! ౬౮

కం. అఱవిరిసిన వేనలితో
నఱదీర్చిన బొట్టుతోడ నళుకనుగొన్న
ల్లరయుచు దెసలం బ్రియుతో
జరుపును గోమలి రహస్యసంభాషణముల్. ౧౯

ఆ. వె. *తోడలమీలు దాఁకఁ గడుఁ దత్తఱించుచు
వింత హొయలుచూపె నింతి యొకతె
చెలు లహేతువుగనె చేయుచుండ్రు విలాస
ములను; హేతువున్నఁ దెలుపవలెనె? ౨౦

కం. కురఁగట నిలిచిన నన్నుం
బరికించియుఁ బువ్వుఁబోఁడి పరికింపని య
క్కారణిని నఖక్షత మనో
హారమగు తన బాహుమూల మటఁ గనపఱచెన్. ౨౧

గీ. బాటసారి! దప్పివడినట్టు లుంటివి!
యేల యవలి కేఁగె దిచటినుండి
లేర యెవరు నిచట వారించువారలు
చాలినంత రసముఁగ్రోలి పొమ్ము! ౨౨

గీ. ఇరులపయ్యెంటజాఱంగ, మరులుగొనుచు
నుదయశైలస్తనాగ్రమం దునిచికరము
కలువకన్నులు వికసింపఁ, జలివెలుంగు
అమరపతి దిఙ్ముఖంబు ముద్దాడుచుండె. ౨౩

---

*ఇది జలక్రీడావసరమునందలిది.

ఆ. వె. అరముడుంగుఁ గన్ను లా యింతిమెయి సోఁకఁ;
బులకరించి జడిమ మొలయు నొడలుఁ;
జెక్కిళులుఁ జెమర్చుఁ జిత్త మానందమ్మొ
బ్రహ్మపదము ముట్టుఁ బాసి జగము. ౨౪

మ. పిదపన్ నిద్రిలి ముందె మేలుకని యుద్వేల స్మర క్రీడలం
దుదితాయాసముచేత స్వాపసుఖమం దున్నట్టి ప్రాణేశులన్
బ్రిదులంజేయక బిగ్గకౌఁగిళుల గ్రింధిన్ స్వీయగాత్రంబులం
గదలంజేయకయుండ్రు జవ్వను లుషఃకాలంబు కావచ్చినన్.

గీ. త్రావి ముమ్మారు మద్యంబుఁ, బూవుఁబోండ్లు
గండ్రతన మొంది వక్రోక్తి గండుమీఱి
తమ రహస్యంబు లుద్ఘాటితము లొనర్చి
కెరలి నగుచుం బరిహాస కేళిఁ దగిరి. ౨౫

గీ. అన్న! భృంగంబ! భ్రమియింతు వఖిలదిశల
నాదు వలపులరాణి కన్పట్టెనోయి!
‘ఔ’నటందువు సఖ! తెల్పు మాలసింప
కెచటఁ గల? దేమి కావించు? నెట్టిదామె? ౨౬

కం. చెలికాఁడ! నీదు డెందము
నెలవగుటం బెక్కుమంది నెలఁతల కందా
చెలి తన్ని ముద్దుగొన ని
చ్చలుఁ దన లేమేని నతికృశం బొనరించున్. ౨౭

ఆ. వె. *తొడలఁ బొడువ మీలు చిడిముడిపాటొంది
వేల్పుచెలులు కనులు బిత్తరింప
హస్తపల్లవముల నట్టిట్టు విదలించు
చైరి దర్శనీయ లాఘులకును. ౨౯

కం. రమణీ! నీ యీ వాల్జడ
కమనీయంబయ్యెఁ గుటిలఘనచికురకలా
పముచేఁ; జీల్చు నయోదం
డమువలె; నలత్రాఁచువలెను నన్నుం గఱచున్. ౩౦

సీ. విప్పఁబాఱిన తామరపువ్వుతోడఁ
బొత్తుపొసఁగని జాబిల్లి పొత్తుఁగూర్చ
చేమి చింతించుచుంటివె, యెడఁదయందు?
చెంపపయిఁ జేయిఁ జేరిచి చిగురుఁబోఁడి! ౩౧

కం. విరియంబాఱఁగ వావిలిఁ
బరికించియు నెట్టొపట్టి ప్రాణము నిలిపెం
దరుణీమణి; యీపిమ్మట
నెఱుఁగుము విని కోఁడికూఁత నేమగునో? కటా! ౩౨

సీ. ముసరఁగా నిమ్ము! జుమ్మని దెసలఁ దేంట్లు
మలయఁగానిమ్ము! మెలమెల్ల మారుతంబు;
పాడఁగానిమ్ము! కోయిలల్ పంచమంబు;
నరుగఁగానిమ్ము! నా యయ్యఃప్రాణములును. ౩౩

---

*ఇది జలక్రీడావసరమునందలిది.

ఆ. వె. నిజముఖానిలమున నెయ్యుఁ డూఁదుచునుండఁ
బాలఁతికనులఁ బడిన పూరజంబు
నచటఁ గాంచుసవతి యక్షియుగ్మమునందుఁ
గోపరజము నిండెఁ గోలఁది మీఱి. ౮౪

గీ. ఉత్తరీయంబుఁ గప్పి గోకొత్తు దాఁచి
మోవిపల్లొత్తు దాఁతువు మూసి కేల
కాని యన్యాంగనాభోగకథలఁ జాటు
కమ్మవాసన లెట్లింకఁ గమ్మఁగలవు ? ౮౫

చ. స్తిమితత నొందెఁ జింతలకుఁ జిత్తము; చెక్కిలి కేలవ్రాలె; నా
స్యముకళదప్పె నౌషసమృగాంకునిరీతినిఁ; బుండువాఱె శ్వా
సములకు మోవి; చల్లఁబడఁజాలదు తాపము శీతలోపచా
రముల; కెవండు దీనిదశఁ బ్రార్థిత దుర్లభుఁడై సహించునో ?

మ. చనుదున్ సుందరి! పాంథుఁడా! చనుము! నీస్వాంతంబునన్
శోకముం
గనఁగాఁబోకుము! శోకమెందుల; కిఁకం గన్నీరు రాత్తేల? వే
చనవైతంచునె; తొందరేలననుఁబుచ్చన్ నీకు? నీతోడఁబో
వనె వాంఛించుచు నిట్లువేగపడు నాప్రాణంబు లత్యంతమున్.

మ. అతివా! సేమమె? నాశరీరము కృశంబై సేమమైయుండె; నె
క్కుతనంగ్రుస్సెను నీయొడల్ ? బలిసి నీగాత్రంబు వర్ధిల్లుటన్
సతి ! నాకీబలు పేలకల్గెనె ? ప్రియాస్పర్శంబులంజేసి; యె
వ్వఁడెనాకుంబ్రియనీవుగాక; యగుచోఁబ్రశ్నింతువే సేమమున్.

మ. మగఁడా! మోటుమనుష్యుఁడీవనము నిర్మానుష్యమే; బాల; నాం
టిగనుంటిన్; బహుళాంధకారములు నిండెన్ నల్దెసల్ మూసికొ
న్నగతిన్ గావునదారిపిడు వెసఁగృష్ణా! మోహనాకార! యం
చొగిఁబల్కాడు వ్రజాంగనంగలియ శ్రీయుక్తుండు
మిమ్మోముతన్. ౮౯

గీ. పిన్న లేఁగొను నాకుఁ దీవియ బిగించి
కొండమల్లియ క్రొవ్విరుల్ కోసి తెచ్చి
కోయజవరాలు కూర్చుండి కొండపైనిఁ
గురులు ముడిపించుకొనెఁ దన తరుణుచేత. ౯౦

మ. పొరుగమ్మా! నిముసంబు మా గృహము వైపుం జూచుచుండమ్మ నే
నరుదెంతున్ వడి నేటినీటి, గొని; యేలా! యింతదవ్వేఁగె దీ
యిరులందందువొ? బావినీళులను మాయింటాయ నానందు; నే
భరియింతుంబలుముండ్లచె ట్లొరసి త్రోవన్ నాయొడల్ చీరినన్.

కం. ఆయందం బాచందం
బాయాలాప క్రమంబు నాసమయమునం
బీయూషధారయై యిడె
హాయిని; నన్నిపు డలంచె నది పెనుజ్వరమై. ౯౧

చ. జలకములాడి సంజతటి చందనలేపము గాత్రవల్లికిన్
అలఁదితి; వస్త్రమించె జలజాప్తుఁడు; వచ్చితి మెల్ల మెల్ల నీ
నెలవున; కెంతకోమలమొ! నీయొడలిప్పుడు సల్లువాఱె; మూఁ
తలు వడకుండ నుండవుగదా! కనుదమ్ములు నీకు సుందరీ!

గీ. బటువుగుబ్బలజంటయు, వాలుచూపుఁ
బఱవ, ద్వారంబున న్నిల్చి వచ్చుపతికి
నలిపెఁ బూర్ణ ఘటంబుల, నలరుదండ
తోరణ, నయత్న మంగళాచార మింతి. ౯౪

శా. ఆహారంబునుమాని,పూనివిషయవ్యావృత్తి నిం, జిత్తముం
'సోహం'వృత్తికిఁ ద్రిప్పి నిల్వఁబడ నాసాగ్రంబునంజూపు,వా
గ్రాహిత్యంబువహించి శూన్యముగ లోకంబెల్ల భావింతువో
హాహా! యోగినివో?వియోగినివొ?నాకోసీ!చెలి!చెప్పవే!

ఆ. వె. తప్పొనర్చు దానుఁ దన్నుట సుందరీ !
ప్రభుల కుచితమగుటఁ బరితపింపఁ;
గలికి! మత్కఠోరపులకకంటకపంక్తిఁ
ద్వత్పదంబు లెంత బాధపడునొ? ౯౬

కం. తదపాంగ మొకఁడు నాకిడి
మదీయహృదయంబు మూలమట్టుగఁ గొనె నా
మదిరాక్షి; యిచ్చి నేనును
హృదయము మదనజ్వరము గ్రహించితినిఁ గటా! ౯౭

ఆ. వె. అహరహంబు హార మట్టిట్టు తూలుచుఁ
బూవుఁబోండ్ల చనులఁ బొరలుచుండుఁ
బొందు నీయవస్థ ముక్తావళియు; నింక
స్మరుని కింకరులము మన కెంత?. ౯౮

చ. నెలఁతనితంబముల్ నడిమినిండుతనంబుహరించె; ఱొమ్ములం
గలకఠినంబులాఁగికొనెఁగాను; గ్రహించెను రోమవల్లిక
న్నుల ఋజువర్తనంబును; మనోజుఁడు గద్దెకురాఁగఁగ్రొత్తగా
బలిమినిదోఁచుకొన్నటులువర్తిలెనొండొరులందదంగముల్.

కం. కలయిక యెడఁబాటులలో
నెలమిని నామదికిఁ గూర్చునెడఁబాటె కడుం;
గలయిక నొకతఱియె; పలు రూ
పులఁజెలి యెడఁబాటునందు ముందు నటించున్. ౧౦౦

చ. తనగతి సౌకుమార్యము పదంబులఁ, బెందొడలం గరంబు, న
క్కునగురుకుంభయుగ్మమునుగూటిచె; నిక్కరణిఁ గజంబు నీ
తనులత నాక్రమించుకొనుఁదన్వి! క్రమంబుగ; జాగుసేయ కిం
కను హరినైన నన్ను వడిగా శరణొంది సుఖింపుమింపుగన్.

* కం. సవతాండ్ర యెదుట దయితుఁడు
పువుదండను గ్రుచ్చి వక్షమున నిడఁ జెలి దా
ని విడదు తడిసిన; వలపునఁ
బ్రవర్తిలును బోలుపు "నాస్తి" వస్తువులందున్. ౧౦౨

కం. చెలువల సావాసముచేఁ
గలుగుంబో! దిట్టతనము కడిఁది జడులకున్;
గలుకుల కుపదేశించును
గులుకులఁ బ్రాయంపుఁదిమురు క్రొంగ్రొత్తగతిన్. ౧౦౩

* ఇది జలక్రీడావర్ణనమునందలిది.

కం. తరుణీమణి ! చూడవె! రా
తిరి నటనటఁ దిరిగి కడపి తెలవాఱఁగ భా
స్కరుఁడు వియోగకృశాంగిని
సరోజినిం బాదపతనసత్కృతిఁ దేర్చున్. ౧౦౪

కం. నిలఁబడి నీముం దెవ్వఁడు
కలికీ ! కలిగించెఁ గనులఁ గళుకుల్ తళుకుల్ ?
కులికించెను గనుబొమలను?
బులకింపఁగఁ జేసె గాత్రము మనోజ్ఞముగన్? ౧౦౫

కం. కలిగించుచుండు వెన్నెల
వలెఁ గన్నుల కెలమిఁ; గల్లువలె మత్తు నిడున్
గెలనికి నాకర్షించును
బలువుర నా పువ్వుఁబోఁడి ప్రభుతవశమునన్. ౧౦౬

కం. ఎలజవ్వన మొలయింపఁగ
విలాసముల నొడలిపైని, విరివిల్తుండున్
ఇలుద్రొక్కి యొసరువెట్టఁగఁ
గలఁపదె? చెలి తపసినేని కనుచూపులచేన్. ౧౦౭

కం. చెలువపుసిరి, యెలప్రాయముఁ
దళుకులు బెళుకులును గలుగు తన్వీమణి పు
వ్వులదండ తేంట్లవలెనే
వలకాండ్రను లాఁగకుండు వలనికి? సఖుఁడా! ౧౦౮

ఆ. వె. తమ్మితీఁగభాతిఁ దనరు నా జవరాలి
తమ్మిఁబోని నెమ్మొగమ్ముఁ గ్రమ్మి
గండుతేఁటికరణిఁ గమ్మని తేనెలు
గ్రోలిక్రోలి తనివిఁగొంటి లెస్స.

గీ. చన్గవ వలుందతనముఁ, బెన్నన్నఁదనము
కవునున, వెడందతనముఁ గన్గవను, నిండు
తనముఁ బిఱుఁదులయం, దెబ్బఁదనము [illegible]
మించు శివురాణి సాక్షాత్కరించుఁగాక.

కం. రమణీమణి తనువల్లరిఁ
గమనీయము రోమలత ప్రకాశిలు నైమ
ల్యముచే స్ఫుటముగఁ బ్రతిబిం
బముఁ దాల్చెనొ? వెనుకనున్న వాల్జడ యనఁగన్.

కం. జవరాలి చన్నుదోయిని
యువకుఁడు చూచుచు శిరస్సునూఁచుచు నిలిచెన్
అవగాఢంబుగ నందుం
దవులొన్నిన చూపు వెలికిఁదలఁచిన కరణిన్. ౧౧౨

కం. హరి యూరేఁచుచుఁ ద్రోవను
సరిగా సిరివోలెనున్న సతి నొక్కతి బం
గరుబొమ్మఁ గాంచి సంశయ
పరుఁడై వీక్షించుచోనియె వక్షఃస్థలమున్. ౧౧౩

కం. చెలి చెక్కుటద్దమును దిగి
వలుందగుబ్బపయిఁ బడెడు వకాౢిలక మా
చలివెలుఁగునుండి మేరువు
తలపై కిం బాఁకు నల్లత్రాఁచన మెఱసెన్. ౧౧౪

గీ. చలితతారకమైన నిశాముఖంబు
రాగమున ముద్దులాడఁ జంద్రుఁడు రాఁగ
నదియు రాగంబుచేఁ దమిస్రాంబరంబు
జాఱినను ముంగలనఁ గాంచఁజాలదయ్యె. ౧౧౫

ఉ. నీవు చివుళ్ళ జొంపముల, నేఁ బ్రియురాలిగుణాలి రక్తుఁడన్;
నీవయిపట్లు నావయిపు నిచ్చ శిలీముఖపంక్తి వచ్చుఁ; గాం
తావరపాదఘాతము ముదం బిడు నీకటు నా; కశోకమా!
నీవును నేను దుల్యులము; నేనె సశోకుఁడనై తి దుర్విధిన్. ౧౧౬

కం. వదనంబు వెల్లఁబాఱెను
హృదయము సరసించె; నొడలు నివ్విధి నడలెన్;
గుదరనిరోగం బెయ్యదొ?
సుదతీ! నీకున్నయట్టి చొప్పివి చెప్పన్. ౧౧౭

కం. మొలకెత్తఁ జిగుర్పఁగ, మొ
గ్గలు దొడఁగం, బూలుపూయఁగ రసాల మిదో!
మొలకెత్తెఁ, జిగిర్చెను, మొ
గ్గలు దొడిగెను; బూలుపూచె గ్రాముండు మదిన్. ౧౧౮

కం. జవరాండ్ర చిన్నెలకునుం
గవీశ్వరుల మధురభావగతులకుఁ గానీ
యవధియు నుండదు; వానికి
నవనిం బునరుక్తిదోష మంటదు లవమున్. ౧౧౯

కం. విలుకాం డ్రెల్లరు సలుపం
గలుగుదు రొకదాని రెండుగా నిల; నాపు
వ్విలుకాఁ డొక్కఁడె సలుపం
గలుగును రెండింటి నొకటిగాఁ జిత్రముగన్. ౧౨౦

కం. లలనాతిలకము వెలిగాఁ
గలదే యమృతంబుగాని గరళముగానీ
కలుగు బ్రదుకు తత్సంగతిఁ;
గలుగును మృతి తద్వియోగకలనఁ గటకటా! ౧౨౧

కం. కనుదోయిఁ గజ్జలంబును
దనూలతకు దువ్వలువయుఁ, దములపుబెజ్జం
దనమును మోవికి; నిదె భూ
షణ మితరము దూషణంబు జవరాలి కిలన్. ౧౨౨

కం. అమృతము బింబాధరమున
నమృతము ముచ్చటలయందు నమృతము కనులన్
అమృతఘటంబులు చన్నులు
ప్రమదామణి సృష్టిగాదు బ్రహ్మాది తలఁపన్. ౧౨౩

కం. తరుణీమణి వేణీలత
పిఱుఁదులపైఁ బడుచుఁ దరుణబృందమును గడున్
వెఱపించెడు పువ్విల్తుని
కొరడాచందమున నెలమిఁ గూర్చుచునుండెన్. ౧౨౪

కం. తనచూపుతూపులను గ్రొ
న్ననఁబోఁడి కడింది దాఁకి నాలుగడుగులం
జని చచ్చెనో? లేదో? యని
వెనుదిరిగియుఁ దరుణుఁ గాంచుఁ బెక్కుతడవలన్. ౧౨౫

కం. దయితుం డెదుటికి రాఁగాఁ,
బ్రియ సల్లాపంబులాడ వెస నా సర్వా
వయవములు కన్ను లవునో?
అయిపోవునొ చెవులు తెలియనయ్యెద సకియా! ౧౨౬

ఆ. వె. కుసుమపువ్వవన్నె గొనబుపుట్టముఁ గట్టి
కడవఁ దలను దాల్చి కలికిమిన్న
కాంచువారిహృదయకమలంబులను గోసి
యునిచి దానియందుఁ జనుచునుండె. ౧౨౭

కం. కనఁబడకుండిన నిన్నుం
గనఁగా నువ్విళ్లుగొందుఁ; గనిపించినచో
జనుదువని వెఱతు; నిన్నుం
గనకున్నను గన్న నాకుఁ గలుగవు సుఖముల్. ౧౨౮

కం. మఱువకుము సుందరీ! నను
స్మరియింపుము! నిను స్మరింపఁజాలను సుమ్మీ!
స్మరణంబు మనోధర్మము
తరుణీ! హరియించి తీవె దాని నిఁకెట్టుల్. ౧౨౯

ఆ. వె. ఎచటికేఁగుచుంటి వీ నిశీధమునందు
యువతి ! హృదయనాథుఁ డున్నయెడకు
ఒంటరిగఁ జరింప నోటలేదే నీకు?
సాయముగను బంచశరుఁడు లేఁడె? ౧౩౦

శా. మోఁకాల్మోడ్చి, పిఱుందులన్ మడమలన్ మోపించి, ముం దద్దమా
లోకంబుం బొనరించుచుం,గుచగిరుల్ త్రుళ్లాడఁ గేలెత్తుచుం
బైకిన్ వ్రాల్చుచు,మ్రోఁగగాజులుకురుల్ నానాగతిన్ దువ్వుచున్
ఆ కన్యామణి కట్టుచుండెముడియో? అస్మచ్చలచ్చిత్తమో?

కం. వలరాజు వాఁడిపువుట
మ్ముల సొమ్మంగొన్న యువసమూహము చిత్త
మ్ములఁ దేర్చును యువతీజన
ముల స్మితపీయూషరస మమోఘౌషధమై. ౧౩౨

కం. [illegible] మమృతము; తేనియ
తెఱుఁగుదుము; రసాలఫలము నెఱుఁగుదుముగదా!
ధర లేఁతి గలదె? శాంతా
[illegible]ంబుకొఱకెను మధుర[illegible]ర్థముఁ జెప్పఁడా! ౧౩౩

కం. తనుఁ గౌఁగిలింప దయితుఁడు
గను తత్తఱపాటుఁ గాంచి కాఁబోలును బ
కుల్కన ముత్తెసరపు రూపున
స్తనద్వయము నవ్వుచున్న సరణిని మెఱసెన్. ౧౩౪

కం. కలియఁబడ రదనకాంతులు
మెలివడఁ గ్రేఁగనులు, పెనయ మెయిదోయియు, మో
ములు గ్రిందుమీఁదులంబడ?
విలాసిమిథునంబు వెలసె విరిపాన్పుపయిన్. ౧౩౫

మ. చెలువా! మద్యము నీవు త్రావఁగను నాచిత్తంబు మత్తిల్లె వ
ర్తిలఁగాఁ గుంకుమచర్చ నీయొడల రక్తింగొంటినే; నీవు చ
న్నులభారంబున మెల్లఁగా నడవఁగాం తుం దొట్రుపాటేను; గం
పిలఁగా నీ నడుమూఁడెనా ధృతి; యహో ప్రేమక్రియల్ చిత్రముల్.

మ. తలఁకంబోకు శశాంక! నాదు మధుపాత్రన్ లేఁడు లేరా హహా! పి
వళుకుం బొందకుము ండెలే! గగనమం దారోహిణీకన్య ద
వ్వుల; నా లెమ్ము! తుటారిక త్తెలగుపువ్వుంబోండ్లతో టక్కటమిం
జెలియించున్ మగవాండ్రచిత్తమిట నాశ్చర్యంబు లేదేమియున్.

కం. తనకటినిఁ ద్రిప్పి కెలనికిఁ,
గనఁబఱచుచుఁ గుచతటంబుఁ, గరమున హారం
బును బట్టి యుఱకసర్దుచు,
వనితామణి మరులు రేఁగి పరికించె ననున్. ౧౩౬

కం. వనితా! వెలుపలఁ దిరుగక
చనుమీ! లోపలికి; గ్రహణసమయ మిది సుమీ!
కని భవదకళంకానన
మును రాహు హరించు వదలి పూర్ణశశాంకున్. ౧౩౯

కం తరుణీమణి! నీచన్నులు
పరకాయింపంగఁ జక్రవర్తులుసుమ్మా!
కర మర్పింతువు కనుకనె
నిరతము మారాజ వయ్యె నీవు ప్రియుండా! ౧౪౦

కం. తరఁగలగముల సముద్రుఁడు
నురుగుల గందంబుఁ గడిఁది నూఱెడు; దానిన్
గరములఁ గొని చంద్రుఁడు ది
క్తరుణీరత్నముల కలఁదుకరణిం గ్రోలున్. ౧౪౧

గీ. అంగుళులచేతఁ గచసమూహంబు నట్లు
కిరణములచేతఁ దిమిరంబుఁ గెలనఁ ద్రోచి
ముదుఁగఁ దామరకన్నులు మోహకలనఁ
జందురుఁడు ముద్దులాడు నిశాముఖంబు. ౧౪౨

మ. కలికీ యిమ్మున్నగఁ దమ్మిపువ్వు గొడుగుంగల్పించి తాల్పంగని
క్కాలన్ బీజమునాటుచుంటివకటా! కొండంత పేరాసతోన్
గలికాలంబిది; యీజగంబు నకృతజ్ఞం; బుండినట్లుండి దోం
గిలుసుమ్మీ!యదినీవహోజ్జ ముఖలక్ష్మిన్ రెండుమూన్నాళ్ళలోన్.

గీ. ఆ శశాంకుండు స్వకళంక మపనయింపఁ
ద్వన్ముఖంబయ్యెఁ; గాని యద్దాన దిద్ది
తిలకముఁ గళంక పఱపయత్నింతు వింతి !
అతివలు కళంకపఱతురం డాశ్రితులను. ౧౪౪

కం. బొమవింటి నెత్తి యొంతగ
రమణీమణి వంచునంత గ్రక్కదలియు డెం
దము దాని చూపుతూపుల
గమిచేతం దూఁట్లు తూఁట్లుగా నయ్యెఁజుమీ! ౧౪౫

చ. కలువలరాయ! నీ వెడఁదగట్టిగఁ గైకొనఁ గోరితేని నా
వలపులరాణి మోముసిరి వారిధికిం జని వేసి నాల్గుము
న్కలు స్వకళంకముం గడిగి కమ్మని కల్వలతావుమాళితో
వలపులనింపు; మన్యగతిఁ బల్కుము!నీవెటఁ?దన్ముఖంబెటన్?

చ. అలచెలిమేనిపైనిఁ గల యచ్ఛపుఁదామరతూండ్లు తేంట్లబా
రులవలెనయ్యె;నింద్రమణి రూపువహించెను నత్తుముత్తె మూ
ర్ఖులకుఁ,దటాన బుస్సుమనిపొంగెఁ జనుంగవ నిడ్డకప్ర; మ
క్కల!చెయిఁబడ్డనీర్మఱిగెఁగ్రాఁగినయిన్మపయిన్ జలంబటుల్.

చ. మొగిళులు గ్రమ్మెమింట;వనభూములు చీకటిమ్రానిపిండుతోఁ
నగపడెఁ గారువట్టె; నిసియయ్యె; భయస్థుఁడితండు రాధ! నీ
వాఁగినిలు నేర్పుశౌరి నన నూఁకొని వెంటనె నందు నానతిం
దగనటు చన్నవారియమునాతట కేళులు సాఁగె జైయనన్.

మ. పనిమీఁదంజనెనామగండు;సవతాల్ ప్రాంతానికిన్ రాదు;బై
ట నన్నున్ ముట్టుతయంచు వీడిగురులింటందూఱిరా బానిసల్
నను సేవింపక కూర్కుచుండిరి యలంతన్; రేయిశయ్యాసహా
యిని సన్నాగమలాలనీయ ! యిటురావే?కావ లక్ష్మీపతీ!

మ. తనివింబొందను నీదుదర్శనముచేతం జేతమం దచ్యుతా !
మనలం గాంచి రహఃస్థులం జను లెదం భావింతు రన్యంబుగా
ననియాపిల్పునఁదెల్పుచున్ నిజవృథాయాసంబుఁజింతిల్లు గో
పినిఁగాఁగింటికిఁదార్చి మోవిగొనుగోవిందుండుమిమ్మాముతన్.

సాధుపత్రము

2వ పుటలో గ్రంథముల పట్టికలో 'ధ్వన్యాలోకము' ను జేర్పవలెను.

10	హాాయలక్	హాాయలుక్
16	మాఁండమ్మై	మాఁందమై
18	గారొత్తు	గోరొత్తు
27	మోకాల్మ్రొడ్చి	మోకాళ్మ్రొడ్చి
,,	శాందా	కాంతా
28	తోట్యాటమిం	తోల్యాటమిం
,,	చెలియించున్	చలియించున్

శిరోమణి సన్నిధానము సూర్యనారాయణశాస్త్రికృత

ముద్రితాముద్రిత గ్రంథములు

౧. జాతక కథాగుచ్ఛము

(ప్రథమభాగము)

ఇందు గౌతమబుద్ధుని పూర్వజన్మ కథ లయిదుగలవు. ఆజంతా, ఎల్లోరాలలోని చిత్తరువు లీ కథలలోనివే. జాతకకథలు ప్రపంచ ప్రఖ్యాతి గలవి. వీనిని గొందఱు గద్యరూపముగా విరచించిరి. పద్యరూపముగా నాంధ్ర భాషలో వెలువడిన గ్రంథ మిదియొక్కటియే. పెద్ద పెద్ద విద్వాంసులు మెచ్చుకొన్న గ్రంథము. దీనిని ఆంధ్ర విశ్వవిద్యాలయమువారు బి. ఏ. కును మద్రాసు విశ్వవిద్యాలయమువారు విద్వాన్, యం. ఏ. పరీక్షలకును, మైసూరు విశ్వవిద్యాలయమువారు ఇంటరు పరీక్షకును పాఠ్యముగా నిర్ణయించిరి.

వెల రు. ౧—౦—౦.

౨. జాతక కథాగుచ్ఛము

(ద్వితీయభాగము)

ఇందు బుద్ధుని పూర్వజన్మ కథలు పదిగలవు. ఇదియును పండితులు పలువురు మెచ్చుకొన్నది.

వెల రు. ౧—౦—౦.

3. కీరసందేశము - ద్వంద్వయుద్ధము

భాగవతమునందలి రుక్మిణీ పరిణయ కథయే కీరసందేశకథ. అం రుక్మిణి బ్రాహ్మణునిఁ బంపినది. ఇందుఁ గీరమును బంపినది. దానిఁబట్టి కథయును మాఱినది. ఇది మధురవాక్యమని పత్రికలు వ్రాసినవి.

ద్వంద్వయుద్ధమనఁగాఁ బితాపుత్రులయిన సోహాబు రుస్తుముల యు కథ. ఆంగ్లమున మాథ్యూ ఆర్నాల్డుకవి వ్రాసిన కావ్యమున కిది స్వేచ్ఛానువాదము. ఈ కథను ఇంత రసవత్తరముగా నాంధ్రమున నెవ్వరును వ్రాయ లేదని హిందూ మొదలయిన పత్రికలు వ్రాసినవి. ఇది మిక్కిలి కరుణ రసప్రపూర్ణము. ఈ రెండు గ్రంథములును మద్రాసు విశ్వవిద్యాలయమువారు ఇంటరుపరీక్షకుఁ బాఠ్యముగా నిర్ణయించిరి.

వెల రు. ౧—౦—౦.

౪. గోవర్ధనాచార్య సప్తశతీసారము

(శృంగారము)

సంస్కృతమున గోవర్ధనాచార్యుఁ డను పండితకవి వ్రాసిన ఆర్యాసప్తశతీగ్రంథమున కిది తెలుఁగుసేత. ఇందలి పద్యములు రసగుళికలు, హృద్యములైన భావములు.

౪౦౦ పద్యములు. వెల రు. ౧—౦—౦.

౫. అమృతకణములు

(శృంగారము)

సంస్కృతాలంకార గ్రంథములం దుదాహృతములైన యనాకరము లగు సంస్కృత శ్లోకముల కిది తెలుఁగుసేత. మనోహరమైన భావములు.

వెల రు. ౦—౮—౦.

౬. పుష్పలతోట

ఖండకావ్యముల సంపుటము. పెక్కు పత్రికలలోఁ బ్రకటించిన కావ్యము. స్వతంత్రములయిన భావములు. వెల రు. ౦—౬—౦.

౭. కావ్యమంజరి

ఇదియు ఖండకావ్యముల సంపుటమే. ఇందు "వరహాలు చేసే పద్య రత్నాలు గల"వని పత్రికలు వ్రాసినవి. వెల రు. ౦—౮—౦.

౮. నడుమంత్రపుసిరి

నడుమంత్రపుసిరి గలవాని స్థితి యిందు వర్ణితము. మన భాషలోఁ బద్యమున హాస్యము తక్కువ. ఆ కొఱఁత నీ చిన్నపొత్తము దీర్పఁగలదు. వెల రు. ౦—౮—౦.

౯. ఖడ్గతిక్కన

ఈతని చరిత్ర మెఱుఁగనివారు లేరు. కానీ దీని నెవరును ఇంతవఱకుఁ బద్యరూపముగా వ్రాసినవారును లేరు. వీరరస ప్రధానమైన గ్రంథము. మద్రాసు విశ్వవిద్యాలయమువారు ఇంటరునకుఁ బాఠ్యముగా నిర్ణయించిరి. వెల రు. ౦—౬—౦.

౧౦. తత్సమచంద్రిక

ఆంధ్రభాషయందలి యొక భాగ మగు తత్సమమున కిది వ్యాకరణము. ఇది భట్టోజీ దీక్షిత విరచితమగు వైయాకరణ సిద్ధాంత కౌముదీ స్థితములగు సంధి, సమాస, సమాసాశ్రయవిధి, స్త్రీ ప్రత్యయ, కృత్తద్ధిత భాగముల నుండియు, కాశికా, మాధవీయ ధాతువృత్తి, గణరత్న మహోదధి, మహా భాష్యము మొదలయిన పెక్కు సంస్కృత గ్రంథములనుండియు కాళే